# షాక్ ది బెస్ట్

కె. లక్ష్మీకాంతమ్మ

అనిల్ పెళ్లికి చాలామంది స్నేహితులు వెళ్లనేలేదు. అందుకు అనిల్‌దే బాధ్యత. అతను ఎవరినీ పిలవకుండానే పెళ్లి చేసుకున్నాడు మరి.

ఇవ్వాళ వచ్చి రిసెప్షన్‌కి రమ్మని అంటే ఎందుకు వెళ్లాలి? అనిల్‌ని ఏం చేసినా తప్పు లేదు. తిట్టడం కాదు.. బాగా ధంచాలి. అంత కోపం వస్తోంది మరి. అతను మనకా ఛాన్సు ఇవ్వకుండా.. ఇలా వచ్చాడో లేదో, అలా హోండా ఎక్కి.. వాడెవడో.. తోకలా ఎప్పుడూ వెనకాలే తిరిగే ఫ్రెండుతో తుర్రుమన్నాడు.

అసలు అనిల్ ఇలా ఎందుకు చేశాడు? ఏమో.. ఫంక్షన్‌కి వెళ్తేగదా తెలిసేది. అవును! ఈ 'కుట్ర' ఏమిటో కనుక్కోవడానికికయినా అక్కడికి వెళ్లాలి.

'మైక్రోకాస్మ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్'.. అది వెన్యూ. ఫస్ట్ ఫ్లోర్‌లో రెండు విశాలమైన గదులు.. ముందుకి వెళ్తే ఇరవై మీటర్ల ఖాళీ స్థలం. ఆ టెర్రేస్ పైన చిన్న షామియానావేసి ఓ పది ట్యూబ్‌లైట్లమర్చారు. టెంట్‌హౌజ్ నుండి తెచ్చిన ముప్ఫయ్ కుర్చీలు, యాంప్లిఫైర్‌కు కనెక్ట్ చేసిన రెండు పెద్ద స్పీకర్లలో నుండి వినవస్తున్న హిందీ పాటలు.. పార్టీ జరుగుతున్న వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి.

ఆటో దిగి తమ్ముడితో కలసి పైకి వెళ్లాను. ఎనిమిది కావస్తోంది. ఇంకా ఇరవైమంది కూడా జనం లేరు. అనిల్ తోక.. ఆ .. వాడిపేరు జోయెల్.. వాడెదురొచ్చాడు పళ్లన్నీ బయటపెట్టి నవ్వుతూ. వాడి వెనక వాడి చెల్లెలు స్వీటీ కూడా అదే టైప్‌లో నవ్వింది.

''ఇంకా ఎవరూ రానట్టుందే'' తమ్ముడు గొణిగాడు. ఇద్దరం వెళ్లి కుర్చీలో కూర్చున్నాం. కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ చుట్టూ చూశాను. అంతా పరిచయంలేని శాల్తీలే. ఆలోచించడానికేమీ లేదు. ఏమైనా తెలిస్తేకదా ఆలోచించడానికి.

సఫారీ డ్రెస్‌లో ప్రత్యక్షమయ్యాడు పెళ్లికొడుకు అనిల్. ''నమస్తే అక్కా!'' నల్లని కళ్లు, సన్నని పొడుగాటి ముక్కు, ముక్కు చివరలు కన్పించకుండా ఐన్‌స్టీన్ మీసాలు.. అమితాబ్ ఎత్తు...

చెవుల్దాకా సాగదీసి మరీ నవ్వుతున్నాడు.. వెధవ!

''అక్కకి కోపమొచ్చింది'' అన్నాడు మొహం ముడుచుకున్న నన్ను చూసి.

''బాగా కనిపెట్టావ్. ఏం జరిగిందసలు?'' కోపంగానే అడిగాను.

''టైం చిక్కలేదు. సబిత వాళ్ల డాడీ, మమ్మీ కూడా త్వరగా పెళ్లి అయిపోవాలని కోరితే సరేనన్నాను. సబిత నీకు తెలీదుకదూ!'' సంజాయిషీ ఇచ్చుకున్నాడు అనిల్.

అనిల్‌ని పరిచయం చేసింది కృష్ణ. వాడు నాకు కజిన్. బెంగుళూరు ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నాడు. దాదాపు రెండు సంవత్సరాల నుండీ నా స్వంత తమ్ముడు శ్యాంకన్నా ఎక్కువ ఆత్మీయుడిగా మారిపోయాడు అనిల్. కృష్ణ, అనిల్‌లది చక్కని ఫ్రెండ్‌షిప్. అనిల్‌ని చూస్తే ఇష్టపడని మనిషే వుండరు. అంత హేండ్సమ్, అంత చిలిపి కూడా. సినిమా హీరోకి కావాల్సిన క్వాలిఫికేషన్లన్నీ వున్నాయి అనిల్‌లో. అన్నింటికన్నా మించి సంస్కారవంతుడు, మంచి కేరక్టర్ వున్నవాడు.

''అక్కా తనొచ్చింది.. సబితా.. అక్క'' పరిచయం చేశాడు.

అలంకరణని బట్టి అనిల్ భార్య అనుకోవాలే గానీ.. మరో సందర్భంలో అయితే మాత్రం తెలిసిన వాళ్లేకాదు, తెలియనివాళ్లు కూడా ఆ అమ్మాయిని చూస్తే ఆ విషయం నమ్మలేరు.

ఈవిడనా అనిల్ చేసుకుంది! ఓమైగాడ్...

ఎలావుందీ అమ్మాయి?! వయసు సరిపోయింది గానీ అసలు ఎక్కడైనా అందం అనే పదార్థం వుందా ఆమెలో? ఒక స్త్రీగా మరో స్త్రీ అందాన్ని డీగ్రేడ్ చేసి చెబుతున్నానూ అంటే.. అందులో సంస్కారహీనత్వం కనిపించినా... అనిల్‌కి జరిగిన అన్యాయానికి మనసుపడే బాధ అది.

పాపం! అని జాలి పడాలా, అనిల్ తప్పిదానికి కోప్పడాలా అర్థం కావడంలేదు.

''కృష్ణకి ఫోన్ చేశాను. లీవ్ దొరకదని చెప్పాడు. నువ్వు స్వీటీతో మాట్లాడుతూ వుండు'' అంటూ భార్యని తీసుకుని తమకోసం ఎరేంజ్ చేసిన సీట్లవద్దకి వెళ్లాడు అనిల్.

స్వీటీ పక్కనే కూర్చుంది. ఈ పిల్లా, జోయెల్, అనిల్‌తో బాగా క్లోజ్‌గా వుంటారని తెలుసు. కానీ ఎందుకో వీళ్లంటే సదభిప్రాయంలేదు.

''లవ్ మేరేజా?'' అడిగాను.

''ఊ '' అంది స్వీటీ నవ్వుతూ. దీని ఆనందం చూస్తే కేసులో దీని హస్తం ఏదో వుండి వుంటుందని పిస్తోంది. వుంటుంది కూడా. అనిల్ వారానికి మూడురోజులు వాళ్లింట్లోనే గడుపుతాడాయె.

''ఎలా?''

''నాక్కూడా అంతగా తెలీదు. ఇదే స్ట్రీట్‌లో వుంది వాళ్ల ఇల్లు. అన్నయ్య ఈ ట్రైనింగ్ సెంటర్ పెట్టాకనే పరిచయం అనుకుంటాను. ఇద్దరూ ఇష్టపడి పెళ్లిచేసుకున్నారు. అంతే.''

భుజాలు ఎగరేసి చెప్పింది టీవీ ఏంకర్‌లా. కొంచెం అందంగానో, కలర్ వుంటేనో.. ఈ పాపని పట్టే తరమై వుండేదా! ఓయమ్మో... చాలా తెలివిగా చెప్పానని భలే ఫీలయిపోతోంది.

అలా చూశాట్ట.. ఇలా చూసిందిట... ఇద్దరూ టిక్కెట్లు కొనుక్కుని సినిమా చూసి ఇంటికి వెళ్లిపోయినట్టుగా.. ప్రేమించేసుకుని పెళ్లి చేసుకున్నారట!

ఈ రోజుల్లో అనిల్ లాంటి యువకులు.. అందాల పోటీలు పెట్టినట్టుగా.. అన్ని ఏంగిల్స్‌లోంచి చూసి, అన్ని స్కిల్స్ చూసిగానీ అమ్మాయిల్తో లవ్‌లోకి దిగటంలేదు. అమ్మాయిలు కూడా తమకు తగిన క్వాలిటీస్ అన్నీ గమనించే.. ఆ స్థాయి యంగ్‌మెన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు.

అసలు ఈ 'దుర్ఘటన' వెనక ఏదో బలమైన కారణమే వుండి వుంటుంది. వందలాది మంది ఫ్రెండ్స్, వెల్‌విషర్స్‌కీ నచ్చని నిర్ణయం... తెలిసితెలిసీ తీసుకుని, అంతమందికీ దూరమైపోవాల్సిన దుస్థితి అనిల్‌కెందుకు పట్టింది?


ఆ మాటకొస్తే అనిల్‌ని ఇష్టపడి వెంటబడ్డ అమ్మాయిల గురించి కూడా నాకు తెలుసు. అనిల్‌కి తగిన బ్యూటీ కోసం నేనూ వెదుకుతుండేదాన్ని.

''అమ్మాయి బ్యాక్‌గ్రౌండ్ ఏమిట్ట?'' అడిగాను.

''తండ్రి ఎల్ఐసీ ఏజెంట్. కొంచెం బాగా డబ్బున్నవాళ్లే.''

''కొంచెం బాగా అంటే?''

''అదే.. సౌండ్ పార్టీయే అంటున్నాను. చెల్లీ, అక్క, తమ్ముడూ వున్నారు. ఇంకో విషయం తెల్సా?'' కొంచెం దగ్గరగా జరిగి, కళ్లు పెద్దవి చేయడానికి విఫల యత్నం చేస్తూ అంది...



''అక్కా.. ఏదో సండేకదా.. ఏదైనా మూవీకెళ్దామని అనుకుంటే.. అనవసరంగా ఈ ప్రోగ్రాంకు లాక్కొచ్చావ్.. ఇంకేం మాట్లాడమంటావ్'' అన్నాడు వాడు.

''అనిల్ పెళ్లి.. అనవసరమైన విషయం అంటావేం?''

''అబ్బా.. చాల్లే కలర్ బాగానే వేశావ్! చూడు.. ఎంత రష్‌గా వుందో..

''కొంచెం ఓవరయింది గానీ... రోజా టీవీలో వస్తున్న సినిమాలూ, సీరియల్సు చూసి చూసి.. అసలు ఏది భూతో, ఏది మంచో అనే వ్యత్యాసం కూడా తెలీకుండా పోయింది.

భార్యాభర్తలు పర్సనల్‌గా బెడ్‌రూమ్‌లో సాగించుకునే సరసాలు కూడా సౌండ్ పెద్దది చేసి సకుటుంబంగా చూస్తున్నాం. ముద్దు, ఫస్ట్‌నైట్ మొదలైనవన్నీ కామన్‌వర్డ్స్‌గా మారిపోయాయి. ఇంకా సెన్సారే మిత్రా... టచ్‌లివ్వకుండా విషయం ఏంటో ఏడు'' అన్నాను.

''అనిల్ ఈ వీధిలో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ పెట్టాక అమ్మాయి... అనిల్‌కి లైనేసింది. అనిల్‌ని

''ఇంటర్‌కాస్ట్ మ్యారేజీ! వాళ్లు అనిల్ కులం కాదు.''

స్వీటీ ఈ మాట ఒక రకమైన విజయగర్వంతో చెప్పి వక్కాణించింది. చూడబోతే ఈ కథకి సూత్రధారి ఈ చుంచే అనిపిస్తోంది.

నిజమే! అనిల్ బ్రాహ్మిన్. కానీ చిన్నతనం నుండీ ముస్లిమ్స్, క్రిస్టియన్ ఫ్రెండ్స్‌తోనే ఎక్కువగా తిరిగాడు. ఈ జోయెల్, స్వీటీలతో మరీ ఎక్కువగా. కానీ ఈ పాయింట్‌మీద అనిల్‌ని ఏమని తప్పుబట్టలేరు!

ఈ ఫంక్షన్ హడావిడిలో అనిల్‌కి తన ఫ్లాష్‌బ్యాక్ చెప్పడానికి టైంలేదు. అవునూ... ఈ శ్యాంగాడు మాట్లాడడేం? రెండు కూల్‌డ్రింక్స్ తీసుకుని వస్తున్నాడు.

కూల్‌డ్రింక్ ఒకటి నాకు ఇచ్చి, వాడొకటి తాగుతూ... పాటకి దరువేస్తున్నాడు కుర్చీమీద వేళ్లతో.

''ఓయ్.. నువ్వేంట్రా కామ్‌గా వున్నావు?''


నిజం చెప్పాలంటే ఇదొక వేస్ట్ కార్యక్రమం! అందుకే అందరూ తప్పించుకున్నారు.''

''శ్యామ్! అనిల్ ఇంత అబ్సర్డ్ డెసిషన్ తీసుకోడాన్కి కారణమేమిటంటావ్?''

''సెన్సార్ చెయ్యవలసిన విషయాలు.. నీకు ఎలా చెప్పడం?! అక్కతో మాట్లాడ్డం ఇబ్బంది కాదా?'' స్టైల్‌గా అన్నాడు వాడు.

## దురద

హృతిక్‌రోషన్, బాబీడియోల్‌ని



చూస్తోంటే మీకు ఈర్ష్య అనిపించటంలేదా అని ఫర్దీన్‌ఖాన్‌ని అడిగితే...

★ నా అందం, నా సెక్సీ స్టయిల్ నాకుంది.

★ నా సినిమాలు నాకున్నాయి.

★ నా ఫ్యాన్స్ నాకున్నారు.

★ మీరే ఇలాంటివి క్రియేట్ చేసి మా అందరి మధ్యా చిచ్చుపెడతారు.

అంటూ క్లాసు పీకాడు.

ష్! గప్‌చుప్ అయిపోదాం! మనకెందుకు. కందకు లేని దురద...

## తారాపథంలో తారాశర్మ

తుషార్‌కపూర్ పక్కన నటిస్తున్న తారాశర్మ (యేదిల్)కి మరో అవకాశం కూడా వచ్చింది సోటీ టి.వి.లో. ఫర్దీన్‌ఖాన్ పక్కన నటిస్తోంది. అంతే కాదు, ఫర్దీన్ హోమ్ ప్రొడక్ట్‌లో కూడా బుక్ అయిందిట. వెంట వెంటనే ఇన్ని ఛాన్సులెలా వస్తున్నాయబ్బా అనుకుంటూ.. ఏడ్చుకుంటూ, కుళ్ళుకుంటున్నారంట బాలీవుడ్ భామలు. తారాశర్మనే అడుగుదాం సీక్రెట్ ఏంటో!

- విరాజి




అదేపనిగా బాల్కనీలో నిలబడి చూస్తూ వుండేది. రోజూ ఏదో ఒక వంకతో సెంటర్ ముందు నడుస్తూ అటూ ఇటూ వెళ్లేది... తర్వాత తన ఇంటర్ మెమో ఇంటర్నెట్‌లో తీసుకుందామని ఇక్కడకొచ్చింది... తనని ఎప్పుడు, ఎలా కలవాలో అడ్రస్ ఇచ్చింది.''

ఆగి నావైపు చూశాడు శ్యాం.

''తర్వాత?'' అన్నాను.

''కట్''

''అంటే వాళ్లిద్దరూ తొందరపడ్డారా?''

''లేదు.. ఆ అమ్మాయే తొందరపెట్టింది.''

''అంటే ఆ తర్వాత జరగరానిది జరిగిందా?''

''ఆవిడ జరగాలనుకున్నదే జరిగింది.''

''అంటే?''

''ఆమె అనిల్‌కి శుభవార్త చెప్పిందన్నమాట.''

''సీన్‌లో ఆవిడ తల్లీ, తండ్రీ, ఇంకోడూ, ఇంకోతీ ఎవరూ లేరా? ఎక్కడ చచ్చారు వాళ్లంతా?''

''నీకెంటే మధ్యలో ఏడుపు? ఇదేమన్నా ట్రాజెడీ సీరియలనుకున్నావా?'' కసురుకున్నాడు శ్యాం.

''డైలాగులు ఆపు. ఇంత ఓపెన్‌గా ఆవిడ సెకండ్ హీరోయిన్లా ఎగబడుతుంటే మధ్యలో ఎవరికీ అనుమానం కూడా రాలేదా?''

''ఏదైనా తెలియకుండా జరిగితే అనుమానాలూ, అపార్థాలూ వస్తాయి.''

''ఓహో... ఇదంతా ప్రీప్లాన్డ్ డ్రామా అన్నమాట. అయినా వేరేకులం వాళ్లు కదా.. తమ కుటుంబం పరువు, ప్రతిష్ఠల గురించి కొంచెం కూడా బెంగపడలేదంటే... విచిత్రంగానే వుంది.''

''అలాకాదు గానీ... ఆ అమ్మాయి అంత అయిపోయాక ఈ విషయం ఇంట్లో చెప్పి, పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సూసైడ్ సీను ఫేస్ కావాల్సి వుంటుందని హెచ్చరించింది.''

''మరి అనిల్‌కెందుకు బుర్ర పనిచేయలేదు? ఎన్నో సినిమాలు చూస్తూ కూడా ఆమాత్రం టాకిల్ చేయలేకపోయాడే! 'నాకు తెలీదు, మీ అమ్మాయే దీనిక్కారణం, అబార్షన్ గురించి ఆలోచించండి' అంటే వాళ్లుమాత్రం ఏం చేసేవారు! బంగారంలాంటి భవిష్యత్తు కాలదన్నుకోవాల్సిన ఖర్మేంటి?''

''అక్కా.. నువ్వు విలన్‌లా మాట్లాడుతున్నావేం? ఒక ఆడదానికి సానుభూతి చూపాల్సింది పోయి...'' ఆశ్చర్యంగా అడిగాడు శ్యాం.

''హీరో అక్క అలాగే అంటుందిలే. అయినా ఇలాంటి ఘోరమైన కుట్రను రచించిన ఆ మనిషి ఆడదైనా, మగాడైనా ఖండించవలసిందేగా. పాపం... అనిల్ ఎలా మోసపోయాడు!'' అన్నాను.

''అక్కా.. భోజనం చేద్దురుగానీ రండి'' అంటూ పిలిచాడు జోయెల్.

''శ్యాం! ఈ జోయెల్, వీడి చెల్లెలు కూడా ఈ విషయంలో ఏమీ చెప్పలేదా?''

''అయ్యో అక్కా! ఆ అమ్మాయి జోయెల్ చెల్లెలి క్లాస్‌మేట్. ఈ చారిత్రాత్మక సంఘటనలో వారిదే ప్రాముఖ్యత.''

అనుకున్నదంతా నిజం అయ్యింది. కానీ ఇందులో అనిల్‌పై జాలిపడుతున్నానెందుకు? ఇదే మరొకరి విషయంలో జరిగితే ఆ అమ్మాయినే సపోర్ట్ చేసి వుండేదాన్నేమో! అసలు నేరస్థుడు అనిలే. ఎవరో రెచ్చగొడితే మాత్రం, తప్పు చేయడం దేనికి? అందుకే అనుభవిస్తున్నాడు...

తప్పదు... అనిల్‌పై సానుభూతి చూపాల్సిన అవసరంలేదు.

భోజనం అయిపోయాక, శ్యాంని తీసుకొని వెళ్లిపోవడానికి రెడీ అవుతున్నాను. జనం చాలావరకు వెళ్లిపోయారు. అప్పుడు గమనించాను ఆ విషయం.

ఒక విషాద కెరటం గుండె తీరాన్ని బలంగా తాకి వెనక్కి విరిగిపడినట్టుగా తోచింది. కంటిలో నీటిపొరలో... మసక మసకగా ఆ దృశ్యం...

సబిత ఒక కాలు ఎత్తు తక్కువగా వున్నట్టు.. కుంటుతూ నడుస్తోంది. సబిత వికలాంగురాలు...

గొంతు రుద్ధమైంది.

అనిల్ అందానికీ, పర్సనాలిటీకీ తగిన భార్య లభించలేదని ఇప్పటివరకూ బాధపడ్డాను. కానీ నాలాంటి శ్రేయోభిలాషులు, మిత్రులు... తనని అర్థం చేసుకోనందుకు అనిల్ ఎంత బాధపడుతున్నాడో ఇప్పుడర్థమైంది.

ఆమె అందవిహీనురాలే కావచ్చు. కానీ వికలాంగురాలు. ఈ రెండూ ఆమె ప్రమేయం లేని భౌతిక విషయాలు. ఆమె హృదయం ఎలాంటిదో ఎలా నిర్ణయించడం? ఆమె రూపం కనిపించినట్లుగా.. ఆ హృదయం కనిపించదే! ఆ హృదయ సౌందర్యం అనిల్ చూడగలిగాడేమో!

అర్హత లేని మగవాడు అందమైన స్త్రీ భార్యగా రావాలని ఆశపడితే వింతగా కనిపించదు. అదే ఒక స్త్రీ విషయంలో జరిగితే విడ్డూరంగా చూడాల్సిన పనేముంది!

ఏది ఎలా జరిగినా... జరిగిందేదో జరిగిపోయింది.

అలాంటి అభాగ్యురాలికి మోసం తలపెట్టని అనిల్ ఉన్నత వ్యక్తిత్వాన్ని, మంచిమనసును అభినందించకుండా ఎలా ఉండేది!

అందుకే 'ఆల్‌ది బెస్ట్' అని దీవించి మనసులు కలిసిన పెళ్లిపందిరి నుండి బయటకు వచ్చాను.

★